నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 19, అక్టోబర్ 2024 పేజీలు - 8


# మూసి పై బిఆర్ఎస్, బిజేపీలు అసత్య ప్రచారాలు మానుకోవాలి

- టిఆర్ఎస్ చేస్తే సుందరీకరణ....
- కాంగ్రెస్ చేస్తే దోచుకోవడమా...?
- కేటీఆర్ విమర్శలు మానుకోవాలి
- మూసి పక్షాలన కోసం ప్రజలు పోరాడాలి
- మండల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

మూసి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని పక్షాలను పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదో దోచుకుంటున్నట్లు కొందరు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నల్గొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం కూడా మూసి పక్షాన చేయాలని నిర్ణయం తీసుకుంది అని మూసి రివర్ ఫ్రంట్ బోర్డును కూడా ఏర్పాటు చేసిందన్నారు. అదేవిధంగా 16, 553 కోట్లతో ప్రణాళిక కూడా రూపొందించింది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు దుర్మార్గంగా మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అంతా మూసి నీళ్లతో వ్యవసాయం చేస్తూ ఏ పంటలు తినలేని పరిస్థితి దాపరించిందన్నారు. కేటీఆర్ తెలివిగలవాడు కానీ ఆయన ప్రదర్శిస్తున్న తీరు సరైంది కాదన్నారు. ఈటల రాజేందర్ కూడా గతాన్ని చూసుకోవాలని ఎందుకు విమర్శిస్తున్నారు అర్థం కావడం లేదన్నారు. బి ఆర్ ఎస్ చేస్తే సుందరీ కరణ.... కాంగ్రెస్ చేస్తే దోచుకోవడమా..? అని విమర్శించారు. మూసి విషయంలో పక్షాలను తాను స్వాగతిస్తున్నామని చెప్పారు. నల్గొండ జిల్లా బాగుపడాలంటే మూసి పక్షాలన తప్పకుండా జరగాలన్నారు. గత్యంతరం లేక మూసి నీటిని వాడుకుంటున్నామన్నారు. మూసి పక్షాన చేస్తుంటే దాన్ని రాజకీయం చేయడం సరైంది కాదని సూచించారు. టిఆర్ఎస్ హయాంలో 1650 కోట్లు ఖర్చుపెట్టి మూసిని కొంత మేరకు కూడా శుద్ధి చేయలేదని ఆరోపించారు. మూసీలో పరిశ్రమల వ్యర్ధాలు రాకుండా చర్యలు తీసుకొనేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. మూసి పక్షాన జరిగితేనే నల్గొండ జిల్లా ప్రజలకు మేలు జరుగుతుందని, మూసి లోకి వ్యర్ధాలను వదులుతున్న ఫార్మా కంపెనీలను ప్రభుత్వం మూసి వేయించాలని కోరారు. నల్గొండ జిల్లా ప్రజలు పార్టీలకతీతంగా మూసి పక్షాల కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూసి పక్షాన చేయాల్సిందేనని నల్గొండ ప్రజలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# వీధి కుక్కలతో భయం.. భయం

- ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న జనం
- రోజురోజుకు పెరిగిపోతున్న వీధి కుక్కలు
- రాత్రి వేళల్లో బయటకు వెళ్లాలంటే భయం భయం





వివరాలు3లో

## నో పార్కింగ్ నందు వాహనాలు నిలిపి ప్రజలకు

# వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు

### ట్రాఫిక్ సిఐ రాజు

***నల్గొండ జిల్లా బ్యూరో***

నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్,రామగిరి, ఓల్డ్ సిటీ,ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నో పార్కింగ్ లో వాహనాలు నిలిపి,ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలను జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు దాదాపు 50 వాహనాలను వెహికల్ లిఫ్టింగ్ (టౌయింగ్ వెహికిల్ )ద్వారా పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ట్రాఫిక్ సిఐ గారికి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ పట్టణంలో వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలిపితే చర్యలు తప్పవని అన్నారు. వాహనదారులు తమ వాహనాలను నో పార్కింగ్ నందు పార్క్ చేసిన, రాంగ్ రూట్ వెళ్ళినా చర్యలు తప్పవని, కావున ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు.ఓ




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ఎయంసి గోదాం, పంచాయతీ కార్యాలయం పరిశీలన



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సన్నరకం, దొడ్డురకం వడ్లు కొనుగోలు చేయుటకు విడివిడిగా కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. దొడ్డు రకం వడ్లకి రూ.2320, సన్నరకం వడ్లకు అదనంగా 500 భోనస్ కలిపి రూ.2820 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు తాలు లేకుండా, తేమ శాతం 17 ఉండేలాగా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. అనాజీపురంలో సన్నరకం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని గ్రామంలో ఎక్కువశాతం రైతులు సన్నరకం సాగు చేశారని మాజీ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తహసీల్దార్, ఎంపిడిఓ, ఎఓ, ఎపియం సమావేశమయి సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రానికి ఎక్కువగా వచ్చే విధంగా ఉంటే సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అనంతరం నాగులపాటి అన్నారంలో ఉన్న 5100 మెట్రిక్ టన్నుల ఎయంసి గోదాంని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి సన్న రకం వడ్లను నిల్వ చేయుటక ఎయంసి గోదాంను ఉపయోగించాలని అధికారులకి సూచించారు. ప్రస్తుతం గోదాంలోని 3500 మెట్రిక్ టన్నుల వడ్లు నిల్వ గల రెండు షెడ్ లను ప్రైవేట్ వ్యక్తులకి లీజ్ కి ఇవ్వటం జరిగిందని అలాగే 1600 మెట్రిక్ టన్నుల ఒక షెడ్డు ఖాళీగా ఉందని అధికారులు కలెక్టర్ కి తెలుపగా వెంటనే లీజ్ రద్దు చేసి మొత్తం 5100 మెట్రిక్ టన్నుల నిల్వ ఉండే మూడు షెడ్డులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యానికి మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వివి అప్పారావు, తహసీల్దార్ లాలు నాయక్ , ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఎపియం అజయ్ నాయక్, ఐకేపీ సెంటర్ ఇంచార్జి అన్నా మేరీ, విబికేలు ధనలక్ష్మి, ఆశా, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీరవోలు నీరజకు మాజీమంత్రి జగదీష్ రెడ్డి నివాళి



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట మండల పరిధిలోని సోలిపేట టీడిపి సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు బీరవోలు ఇంద్రారెడ్డి సతీమణి నీరజ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, నాయకులు ఈదుల యాదగిరి, నర్రా పరమేష్, సుధాకర్, సూర్యనారాయణ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కీసర సంతోష్ కుమార్ రెడ్డికి గ్రంధాలయ చైర్మన్ పదవి ఇవ్వాలంటూ నాయకుల డిమాండ్



మోతే, మేజర్‌న్యూస్ : కీసర సంతోష్ కుమార్ రెడ్డికి గ్రంధాలయ చైర్మన్ పదవి ఇవ్వాలంటూ పలు మండల నాయకుల డిమాండ్ సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో అనే ఉత్కంఠత సూర్యాపేట జిల్లాల్లో నెలకొంది. ముఖ్యంగా జిల్లాలో ఈ హెూదాను దక్కించుకునేందుకు ఓ నాయకుని పేరు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. తమకు ప్రతినిత్యం దక్కుతుందని నమ్మకంతో ఉన్నారు, జిల్లా ఏర్పడిన నాటి నుంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఉన్నరు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందని జిల్లా స్థాయి నాయకులను గుర్తించి ఉన్న నాయకులకి గ్రంథాలయ చైర్మన్ పదవి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వారి నాయ కులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలోని పాలం మండల కోదాడ నియోజక మండ లాలు మోతే మునగాల నడిగూడెం చిలుకూరు అనంతగిరి కోదాడ టౌన్ కోదాడ రూరల్ సూర్యాపేట నియోజకవర్గం చివ్వెంల ఆత్మకూర్ ఎస్, పెన్‌పహాడ్ సూర్యాపేట టౌన్ సూర్యపేట రూరల్ తదితర మండలాలు కోరుకుంటున్నారు.

## 10 కోట్ల నిధులను మంజూరు చేయించిన

# ఎమ్మెల్యేకు సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలోని పలు గ్రామాల రోడ్ల నిర్మాణం కొరకు సుమారు 10 కోట్ల రూపాయల నిధులు మంజూ రు చేయించినందుకు శుక్రవారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డిని ఢిల్లీలోని వారి నివాసంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి ప్రత్యేక కృత్జ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మంత్రి వర్గ విస్తరణలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని మునుగోడు ప్రజల తరుపున ఆకాంక్షించారు.

## విజన్ మునుగోడులో భాగంగా కోటి రూపాయల

# నిధులు మంజూరు చేయించడం హర్షనీయం

## కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : విజన్ మునుగోడులో భాగంగా కోటి రూపాయల నిధులను మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించడం హర్షనీయం అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 50 లక్షల రూపాయలతో చండూర్ రోడ్డు నుండి దుబ్బకాల్వ రోడ్డు వరకు (వయా మేకల అంగడి), 50 లక్షల రూపాయలతో చండూర్ రోడ్డు కస్తూర్బా పాఠశాల నుండి బుడగ జంగాల కాలనీ వరకు మంజూరు చేయించారన్నారు. రాబోయే మంత్రి వర్గ విస్తరణలో తప్పకుండా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రావాలనీ ఆకాంక్షించారు. ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవితో మునుగోడు ఇంకా అభివృద్ధి పరుగులు పెడుతుంది అని ఆశా భావం వ్యక్తం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పాలకూరి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన 24 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కుంభం చెన్నారెడ్డిలు స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్ష్మమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారు లక్ష్మమ్మతో పాటు గ్రామస్థులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోగుల జానకి ప్రకాశ్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేష్, ఉప్పునూతల రమేష్, కాంగ్రెస్ నాయకులు కుంభం భూపాల్ రెడ్డి, జంగం రాములు, వట్టి వెంకట్ రెడ్డి, సోమగోని రమేష్, ఉప్పునూతల చిన వెంకన్న, రావుల మల్లేష్, ఉప్పునూతల లింగస్వామి, పాలకూరి వెంకన్న, నిమ్మల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



***తుర్కపల్లి :*** తుర్కపల్లి మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా పోతరాజు జహంగీర్ ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జహంగీర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజ లతో చర్చించి ఉద్యమాలు నిర్వహిం చ్ డ్ ం తో పా ట ు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సంఘాలను బలోపితం చేసి ప్రజా పునాదిగా పెంచుకుంటామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగసంపత్ కూమార్‌కు నివాళులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ రంగసంపత్ కూమార్ గుండెపోటుతో మృతి చెందారు, శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రంగ సంపత్ కుమార్ మృతి పట్ల సుభాస్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించినారు. మాజీ సింగల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగ సంపత్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ నాయకులు వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు గోదాసు పృధ్వీరాజ్, ఎండి రెహాన్, ఎండి నాసర్, అముద లక్ష్మణ్, గురుకు శివ ఎండి వహీద్, గోదాసు శీను, గొరిగి నరసింహ, కందుల హనుమంతు, బర్ల స్వామి, కక్కిరేణి రవీందర్, రమేష్ పర్వతాలు, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామన్నపేట సింగిల్ విండో చైర్మన్ రంగసంపత్ కూమార్ హైదరాబాద్ లో గుండె పోటు మృతి చెందారు. రంగసంపత్, స్వర్గీయ మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తమం రెడ్డికి సన్నిహితులు కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గం నాయకులుగా పనిచేశారు. రంగసంపత్ 1995లో రామన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా 2006 వరకు పనిచేశారు. రంగసంపత్ కూమార్ జనంపల్లి పేరు ఉన్న సహకార సంఘన్ని రామన్నపేట సహకార సంఘంగా మార్పు చేశారు.ఆయన సహకార సంఘం అభివృద్ధిచేసి జిల్లాలోనే రామన్నపేట వ్యవసాయ సహకార సంఘానికి, రంగసంపత్ కూమార్ గుర్తింపు మంచి పేరు తిసుకోచ్చారు, రామన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రంగసంపత్ కూమార్ రైతులకు సకాలంలో ఋణలు, యూరియా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచేవారు. కాంగ్రెస్ పార్టీ నాయకులుగా రంగసంపత్ కూమార్ ప్రజలకు ఎంతగానో సేవలు చేశారు.

***రంగసంపత్ కూమార్ మృతి పట్ల పలువురి సంతాపం***

ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ రంగసంపత్ కూమార్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఉప్పు ఈశ్వరయ్య,లక్ష్మాపురం మాజీ సర్పంచ్ ఉప్పు ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రామిని రమేష్,కోంపెల్లి విజయనంధం, కోంపెల్లి సురేష్,తమ్మశెట్టీ సందీప్ కూమార్, శ్రీలా నాగభూషణం, కోంపెల్లి సత్తయ్య, ఉప్పు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మందడి రవిందర్ రెడ్డి,నీల దయాకర్,ఎండి జమీర్ధోన్, ,ఎండి నాసార్, గోదాసు సుగ్రీవులు, వనం విఠల్, మారంపల్లి మల్లా రెడ్డి,కూనూరు గోపాల్ గౌడ్, గోర్గె బిర్ప, కేశవదాసు వెంకటేశం, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బట్టె నారాయణ, డైరెక్టర్లు,గోర్గె నర్సింహా, బోయపల్లి యాదయ్య, బత్తుల శంకరయ్య,మామిండ్ల జహంగీర్ గౌడ్,బండ కృష్ణా రెడ్డి,ఎర్ర సుశీల, నోముల లక్ష్మయ్య,కూనూరు సత్తయ్య, గోర్గె శంకరయ్య తదితరులు రంగసంపత్ కూమార్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

# ఎంపిడిఓకు మేమో, పంచాయతీ కార్యదర్శికి షోకాజ్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించిన అనంతరం మండలంలోని నాగులపాటి అన్నారం పంచాయతిలోని రికార్డ్ లని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించగా పన్ను రిజిష్టర్ లేకపోవటంతో కలెక్టర్ కార్యదర్శి అశోక్ ని అడగగా ఇంకా పన్ను వసూలు చేయటం మొదలు పెట్టలేదని కార్యదర్శి చెప్పారు. అలాగే కార్యదర్శి గ్రామంలో పర్యవేక్షణ లేక పోవటాన్ని గమనించిన కలెక్టర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి కె అశోక్ కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని, పర్యవేక్షించాల్సిన ఎంపిఓ సంజీవయ్యకు మెమో జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# పిడుగు పడి 39 గొర్రెలు మృతి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని బోడల్ దిన్నె గ్రామానికి చెందిన మల్లెపూల లింగయ్య, యాలకానీ లింగయ్య గొర్లపై శుక్రవారం పిడుగు పడి 39 గొర్రెలు మృతి చెందాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తమ గొర్రెలను మేత కోసం ఊరి చివర్లో ఉన్న ప్రాంతానికి తోలుక పోయామని, కొద్దిసేపట్లోనే ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చిందన్నారు. ఈ క్రమంలో 300 గొర్రెల గుంపు పై పిడుగు పడగా అందులో 39 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారుగా రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# గ్రామాలలో అంధకారాన్ని తొలగించి వెలుగులు నింపడమే ఎమ్మెల్యే లక్ష్యం

- సింగారం గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి
- సింగారంలో ఎల్ఈడి హైమాస్ట్ లైట్లు ప్రారంభం
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సింగారం గ్రామస్తులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో అంధకారాన్ని తొలగించి వెలుగులు నింపడమే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ లక్ష్యంగా పెట్టుకున్నారని సింగారం గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో మంజూరు అయిన 28 హైమాస్ట్ లైట్లును ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వాటిని గ్రామంలో వార్డ్‌ల ప్రక్రారం అవసరం ఉన్న చోట గుర్తించి స్తంభాలకు వేయించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగారం మాజీ సర్పంచ్‌లు పోగుల జానకి ప్రకాష్, ఉప్పునూతల రమేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పగిల్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్‌లు వట్టి వెంకట్ రెడ్డి, జంగం రాములు, సోమగోని రమేష్, కుంభం భూపాల్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, ఉప్పునూతల వెంకటేశ్వర్లు, కారింగు సత్తయ్య, మునగాల సుమన్ పాల్గొన్నారు.

# పిడుగు పడి గేదె మృతి



గరిడేపల్లి, మేజర్ న్యూస్ : మండ లంలోని సోమ్లా తండా చెందిన గుగులోతు పుషింగు బీచా నాయక్ చెందిన, గేదె శుక్రవారం సాయంత్రం పిడుగు పడడంతో మృతి చెందింది. 50 వేల విలువలు గేదె మృతి చెందడంతో, రైతు ప్రభుత్వ నుండి ఆర్థిక సాయం అందించాలని అధికారులు కోరారు.

# రేషన్ బియ్యం పట్టివేత



పాలక వీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామ సరిహద్దు లో శుక్రవారం రోజు ఉదయం సుమారు మూడు గంటల సమయంలో గుడు గుంట్ల పాలెం, మూసి ఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాలకు సంబంధించిన సుమారు 60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రెండు ట్రాక్టర్ల పై తరలిస్తున్న వ్యక్తులను పాలకీడు పోలీస్ స్టేషన్ వారు పట్టుకోవడం జరిగింది. ఇట్టి విషయంపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు పాలకీడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# వీధి కుక్కలతో భయం.. భయం

నకిరేకల్, మేజర్‌న్యూస్ : వీధి కుక్కలు చిన్నారులపై వృద్ధులపై వాహనదారులపై దాడులు చేసి కరవడంతో తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో మున్సిపాలిటీలలో ప్రతిరోజు వృద్ధులు మహిళలు పాఠశాల విద్యార్థులు వాహనదారులు కుక్కలతో సహవాసం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులపై రాత్రి వేళల్లో వాహనదారులపై రోడ్డు వెంట నడుస్తున్న మనుషులపై కుక్కలు వెంటపడి తరుముకుంటూ గాయపరచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటూ రాత్రి వేళలో మధ్యాహ్నవేళలో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న వారిపై వాహనదారులపై ఒకేసారి దాడులు చేయడంతో తీవ్ర గాయాల పాలవుతున్నారు. నకరికల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఇదే కుక్కలు బెడద ఉద్యోగులు చిన్నచిన్న వ్యాపారస్తులు వ్యాపారాలు ముగించుకుని ఇండ్లకు వెళ్లే సమయంలో కుక్కలు ఎక్కడ మీద పడతాయో అని భయం భయంగా ఇంటికి వెళ్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా పలు వీధుల్లో పిచ్చికుక్కలు తిరుగుతూ ఒంటరిగా వెళ్తున్న వారిపై దాడులు చేసి కరవడంతో వైద్య చికిత్సలు చేసుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా కుక్కల నివారణకై పట్టణంలో ఉన్న కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మూసి రోడ్డు పటేల్‌నగర్ వాసవి నగర్ కడపర్తి రోడ్ ప్రధాన రోడ్లలో కుక్కలు స్వైర విహారం చేయడంతో ప్రజలు భయకంపితులవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నకరికల్లు నియోజకవర్గంతో పాటు పలు గ్రామాలలో ఉన్న కుక్కలను తరలించి కుటుంబ నియంత్రణ చికిత్సలు చేయాలని విద్యార్థులు వృద్ధులు మహిళలు వాహనదారులు రాత్రి వేళలో రోడ్డుపై వెళ్తున్న పాదాచారు లు చిన్నారులను కుక్కలు దాడి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



మోతే, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మండల పరిధిలోనీ నామవరం గ్రామంలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో మూఢనమ్మకాల పై, రోడ్డు ప్రమాదాల పై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కోటయ్య కానిస్టేబుల్ రాంనరసయ్య కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ కోడి శ్రీనివాసులకు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం-2024



చండూర్, మేజర్‌న్యూస్ : గాంధీజీ ఫౌండేషన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024కు ఎంపికయ్యారు. ఈయన ఈ అవార్డును ఈ నెల 22వ తేదీ మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, దయానందులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రిటైర్డ్ జడ్జ చంద్రకుమార్, గోపిశెట్టి నిరంజన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజనారాయణ్‌లు పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తాను గాంధీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డుకి ఎంపికయానని తెలిపారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



గుండాల, మేజర్‌న్యూస్ : అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కే.హనుమంత్ జండగే పాఠశాలను ఆకస్మికంగా తనకి చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి విధులకు హాజరైన వెంటనే సంతకాలు చేయాలని సూచించారు. సంతకాలు చేయకుండా విధులు నిర్వహించిన రానట్టే కదా అని అన్నారు. అనంతరం పాఠశాల గదులను క్లాసులను పరిశీలించి రూముల దర్వాజాలు పుచ్చిపోయిన అందరం వాటి స్థానంలో కొత్త దర్వాజాలు చేయించాలని తాసిల్దారును ఆదేశించాడు అవసరమైతే అమ్మ ఆదర్శ పాఠశాల బడ్జెట్ లోనే చేపించి అభివృద్ధి చేయాలనే అన్నారు. అనంతరం క్లాసులోకి వెళ్లి పిల్లల చదువు పైన ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టి పిల్లలు బాగా చదువుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. వీరి వెంట స్థానిక తహసిల్దార్ జల కుమారి పాఠశాల ప్రిన్సిపల్ రాములు స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

## - ఆర్డీవో శ్రీనివాసులు

### - ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌస్ భూ నిర్వాసితులతో సమావేశం




చింతలపాలెం, మేజర్‌న్యూస్ : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌస్ నిర్మాణానికి వెల్లటూరు భూ నిర్వాసితులతో సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో శ్రీనివాసులు. చింతలపాలెం మండల కేంద్రంలో పాత వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌస్ నిర్మాణంలో భాగంగా వెల్లటూరు రైతులతో మండల కేంద్రంలోని రైతువేదిక లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ పంపు హౌజ్ నిర్మాణానికి అవసరమయ్యే 68.28 ఎకరాల తో పాటు దానికి అనుబంధంగా ఉన్న సుమారు 20 ఎకరాల భూమిని కూడా భూసేకరణ లో తీసుకోవాలని వెల్లటూరు రైతులు కోరారని, దానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. అదేవిధంగా పైపులైన్ వెంబడి రోడ్డు నిర్మిస్తారని రైతులు అపోహ పడుతున్నారని, అలాంటి ఆలోచన లేదని అన్నారు. భూ సేకరణలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మార్కెట్ రేటు ప్రకారం ఎకరాకు 40 లక్షలకు తగ్గకుండా భూ పరిహారం అందించాలని ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కాగా చింతలపాలెం గ్రామలో పైపులైన్ మార్గం వెళ్ళే రైతులు తమ భూభాగం నుండి లిఫ్ట్ పైపులు వద్దని గతంలో కూడా ఇలాగే లిస్టు పైపుల వల్ల పంటలు దెబ్బతిన్నాయని నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానం చేసిన మండల పిఆర్‌టియుటిఎస్ నాయకులు

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఆత్మీయ సన్మానం చేసిన అనుముల మండల పిఆర్‌టియుటిఎస్ నాయకులు. హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ని శుక్రవారం నాడు సాయంత్రం హాలియా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనుముల మండల పి ఆర్‌టియు టి ఎస్ ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలలతో ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానని మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మంచికంటి మధు,చెన్ను వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస రెడ్డి, మందా సైదులు రావు గౌతమ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాంపాటి అరవింద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనుగొండ సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి వడ్త్యా నోవా, సైదిరెడ్డి, సైదులు, జిల్లాలో ఉపాధ్యక్షులు మేగావత్ లోక్ నాథ్, కన్మంత్ రెడ్డి విజయపాల్ రెడ్డి, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.మంచికంటి మధు,చెన్ను వెంకటరెడ్డి.అనుముల మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయంకృషితో ఎదగాలి

## టీ హవర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : పోలేపల్లి రాంనగర్ సాగర్ హైవేపై టీ.. హవర్ షాప్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ. మునుకుంట్ల . శేఖర్ గౌడ్ మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం ప్రొప్రైటర్ బోదాస్ విజేందర్ అభినందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోప్రైటర్ .బోదాసు విజేందర్, వారి బంధువులు, సభ్యులు, దండుగల రవి. బోదాసు. శ్రీశైలం, గండికోట రాజు, సత్యనారాయణ, మహేష్,.శ్రీను ఉన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొప్పుల ..జంగయ్య గౌడ్, దొంత కొని. శేఖర్, వన మైసమ్మ గుడి చైర్మన్. సిద్ధగొని. కృష్ణ గౌడ్, దుబ్బాకుల. మదార్, మాజీ ఉపసర్పంచ్ ఈరేటి. పద్మ శేఖర్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు సిద్ధగొని .నవీన్ గౌడ్ పోలేపల్లి రాంనగర్ గ్రామస్తులు, పార్టీల నాయకులు ఉన్నారు

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## కంబాలపెల్లి ఆనంద్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు మతోన్మాద వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపల్లిమండల కుర్మపల్లి శాఖ సమావేశంలో కంబాలపల్లి .ఆనంద్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో రెచ్చగొడుతూ, పేదల దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. ఇండియా బ్లాక్ పేరిట ప్రతిపక్షాలు గత ఎన్నికల్లో కొంత మేరకు బిజెపి ప్రభావాన్ని తగ్గించాయి. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాదం తగ్గించే దిశగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటాలు నిర్వహించాలని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా, సర్వేలు, ప్రజాభిప్రాయం పేరిట కాలయాపన చేస్తుందన్నారు .రైతు భరోసా నిధులను మంజూరు చేయలేదన్నారు. రాబోయే రోజులలో ప్రజా సమస్యలపై పోరాటాలలో ముందు ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది .నూతన కార్యదర్శిగా కూర్మపల్లి 1 గ్రామ కార్యదర్శిగా పోలేజి. బ్రహ్మాచారి, కురుమ పల్లి 2 కార్యదర్శిగా చలి చీమల .కోటేష్ సాయి ,కార్యదర్శి దండేకార్ .ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి. వుడు గుండ్ల .రాములు ,మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, అమృతాచారి ,శ్రీకాంత్, మురళి ,వెంకటయ్య, రాజు ,విటల్ ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో శ్రవణ్ కుమారి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండల వ్యవసాయ అధికారి పి. శ్రావణ కుమారి మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనికి చేశారు..ఎవరైనా డీలర్లు కల్తీ, లేదా నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు లేదా పురుగు మందులు అమ్మినచో డీలర్ల పై చట్టరీత్యా కఠిన చర్యలు మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయబడును అని అన్నారు.. రైతులు అధీకృత లైసెన్సు పొందిన డీలర్లు వద్దనే పురుగుమందులు, విత్తనాలు మరియు ఎరువులు కొనుగోలు చేయాలని అన్నారు.



### ఈనెల 22న జరిగే

## సిపిఎం పట్టణ మహాసభను జయప్రదం చేయండి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఈనెల 22న నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జరిగే సిపిఎం పార్టీ పట్టణ మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ కోరారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయం అరిబండి భవన్‌లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రానున్న కాలంలో పార్టీ అభివృద్ధి కోసం, భవిష్యత్తు ఉద్యమ నిర్మాణం కోసం నిర్ణయాలు చేయాలని, పార్టీ నిర్మాణ కర్తవ్యాలను అమలు చేయాలన్నారు. రానున్న కాలంలో నేరేడుచర్ల పట్టణంలో ప్రజా సమస్యల పై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఎస్కే ఆఫీస్, గుర్రం ధనమూర్తి, కృష్ణవేణి, పాతూరి శ్రీనివాసరావు, సట్టు. శ్రీను, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల అదనపు వైద్యాధికారిగా వెంకటేష్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు వైద్యాధికారిగా డాక్టర్ వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అయన ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఇక్కడికి బదలి పై వచ్చారు.

## గ్రామపంచాయతీలో సమీక్ష సమావేశం




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊట్కూరు గ్రామంలో వివిధ శాఖల వారికి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు గ్రామ సభ స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. శుక్రవారం గ్రామ సభలోగ్రామ పంచయతీల్లో సమస్యల గూర్చి చరిచంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య, నీటి సరఫరా, పైప్ లైన్ సమస్యలు గురించి చర్చించినట్లు తెలిపారు. వీధిలైట్లు వేయించాలని .నాటిన ప్రతి మొక్క బ్రతికెట్టు శ్రద్ధ తీసుకోవలని కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందేన్నారు. ఈ కార్యక్రమంలో జంగమ్మ, వెంకటాచారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా వరప్రసాద్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండల డిప్యూటీ తహసిల్దారిగా బిట్ల.వరప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన మాడుగులపల్లి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన అమ్మద్ అబ్దుల్ సత్తార్ కేతేపల్లి తహసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## కొనసాగుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జలయజ్ఞం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో సుమారు 25 రోజుల నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు ప్రతి చెరువు ప్రతి ప్రాజెక్టు ప్రతి కాలువ తిరుగుతూ జలయజ్ఞం కొనసాగిస్తున్నారు. తుర్కపల్లి మండలం గంధమల్ల నుండి ప్రారంభమైన ఈ జలయజ్ఞం కార్యక్రమం సుమారు 25 రోజులు పాటుగా ఆలేరు నియోజకవర్గం నలుమూలల నీరు ప్రవహించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంలోనే శుక్రవారం ఈరోజు యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి దాతరపల్లి వద్ద కాల్వలను సందర్శించారు. జంగంపల్లి వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో దాతరపల్లి,రాళ్లజనగం,గొల్లగుడిసెలు,యాదగిరిగుట్ట,వంగపల్లి,చోల్లేరు,మహబూబ్ పేట గ్రామం నుండి మోటకొండూరులోని బిక్కేరు వాగు వరకు ఈ నీటిని పంపించేందుకు,అదేవిధంగా తుర్కపల్లిమండలంలోనిసంగ్యతాండ,తోకచేరువు కి నీటిని పంపే పైప్ లైన్ ని సందర్శించారు. అనంతరం మల్కాపూర్ గ్రామ శివారులో కాల్వ వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడం తో మల్కాపూర్, ఇప్పటికే నిండిన తోకచెరువు నుండి మల్లాపూర్,సైదాపూర్, మాసాయిపేట,మైలార్ గూడెం, రామాజీపేట, తాళ్లగూడెం, వరకు అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో మ్యాపును పరిశీలిస్తూ చెరువులు నింపేందుకు కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం లోని రైతులందరూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బంగారు పుస్తె మట్టెలు - బహుకరణ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా, యాదగిరిగుట్ట మండలము, చిన్న కందుకూరు గ్రామనికి చెందిన భీమగోని పోషయ్య గౌడ్ కూతురు భార్గవికి పుస్తె మట్టెలు అందజేత. పేదింటి అమ్మాయి భార్గవి తల్లీ హేమలత గత కొద్ది సంవత్సరాల క్రితం పరమపదించారు. విషయం తెలుసుకున్న లిశ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మామిడి రామకృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శి బత్తుల రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి విజయ్ గౌడ్, ఉపాధ్యక్షులు మోరిగాడి ఉపేందర్ గౌడ్, అధికార ప్రతినిధి కనకరాజ్ గౌడ్ ,ఆర్గనైజర్ చందర్ గౌడ్ ,యాదాద్రి జిల్లా అధ్యక్షులు వట్టిపల్లి రాజు గౌడ్ దాతల సహకారంతో పెళ్లి కూతురు మేనమామ గందమల్ల రాజు గౌడ్‌కు హనుమాన్ దేవాలయంలో అందజేశారు. పేదింటి ఆడబిడ్డ భార్గవికి బంగారు పుస్తె మట్టెలు అందజేయడం సంతోష దగ్గ విషయమని ప్రతి పేదింటి అమ్మాయికి మా శ్రీ నూతన గౌడ సంఘం తరుపున బంగారు పుస్తె మట్టెలు అందజేస్తామని తెలిపారు.



## ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహొత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జారాయిలు రాత్రికి రాత్రే మాయం చూస్తున్నారు. తాజాగా ఇటువంటి సంఘటన నే మరోసారి వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 92 లో ఉన్నటువంటి 313 చదరపు గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలను ప్రారంభించారు. దీనిని గమనించిన స్థానికులు అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు రంగంలోకి దిగి నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు అండదండలతోనే ఈ ఆక్రమణల పరంపర కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి స్థలాలను కంచవేసి రక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఆక్రమణలకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకై గెజిట్ నోటిఫికేషన్

## - దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : దేవాదాయ శాఖ భూముల పరిరక్షణలో భాగంగా స్టేట్ గెజిట్ నోటిఫికేషన్ ఇస్తున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలోని పలు ఆలయాల అభివృద్ధి వివరాలు, భక్తులకు కల్పిస్తున్న వసతుల వివరాలు, దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు చేపడుతున్న చర్యల వివరాలు తెలుపుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేవాదాయ శాఖకు చెందిన భూములను పరిరక్షించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని వివరించారు. దేవాదాయ భూములను సర్వే చేసి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు 34 వేల 92 ఎకరాల దేవాదాయ భూములకు జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని అన్నారు. 57 శాతం దేవాదాయ భూములను ధరణిలో నిక్షిప్తం చేయడంతో పాటు ఇతరలు ఆ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు లేకుండా చర్యలు తీసుకున్నమన్నారు.ఆలయాల అభివృద్ధి...రాష్ట్రంలోని ప్రముఖ ఆలాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాబోయే బ్రహ్మోత్సవాల నాటికి యాదగిరి గుట్ట దేవాలయ గోపురానికి 60 కిలోల బంగారంతో తాపడం చేస్తున్నామన్నారు. దాతల చే సేకరించిన 15 కోట్ల విరాలాలతో ఉచిత అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీనివలన రోజుకు సూమారు 2500 మంది భక్తులకు ఉచిత అన్నప్రసాదాన్ని అందించే వీలు కలుగుతుందని అన్నారు. అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు విశ్రాంతి భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలినడక భక్తులకు ఎండ నుండి ఉపశమనం కల్పించేందుకు షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి మాస్టర్ ప్లాన్ లో భాగంగా భూ సేకరణ చేసెందుకు 60 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వీటితో పాటు వేములవాడ, భాసర వంటి ప్రముఖ ఆలయాల అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అన్ని దేవాలయాల వెబ్ సైట్ లను ఒకే గొడుగుకిందకు తీసుకు వచ్చి దేవాదాయ శాఖ సమగ్ర వెబ్ సైట్ ను తయారు చేయబోతున్నామన్నారు. త్వరలో దేవాదాయ శాఖ యాప్ ను ఏర్పాటు చేయడంతో పాటు క్యూఆర్ కోడ్ విధానం ద్వారా భక్తులు తమకు ఇష్టం వచ్చిన దేవాలయాల వివరాలు స్థల పురాణాలు తెలుసుకునే వీలు కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం...గత 15 సంవత్సరాలుగా బదిలీలు లేకుండా ఒకే చోట పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు ఉపశమనం కల్పిస్తూ భారీగా భదిలీలు చేపట్టమన్నారు. దేవాదాయ శాఖలోనే ఇది రికార్డు అన్నారు. ప్రెసిడెన్షియల్ ప్ఆర్డర్ 2018 వచ్చిన తర్వాత జోనల్ సిస్టమ్ ప్రకారం సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ను సవరించుకున్నామని అన్నారు. చాలా రోజులుగా దేవాదాయ శాఖలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించామని తెలిపారు.

# టిజిపిఏస్సీ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను అత్యంత ప్రాముఖ్యతతో ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన కో-ఆర్డినేషన సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు దిశా,నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు,21వ తేదినుంచి 27వ తేదవరకు జిల్లాలో నిర్వహించే టిజీపి ఏస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకోసం 8 పరీక్ష కేంద్రాల్లో ఏక్కడ కూడా ఏలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌నుంచి ప్రశ్నా పత్రాలు పరీక్ష కేంద్రాలకు పోలీసు బందోబస్తు,పర్యవేక్షణమధ్య రూట్స్ వారిగా ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు తరలించాలని, అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్ళేటపుడు వారికి ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రాల్లో లైటింగ్ ,తాగునీరు, సానిటేషన్ మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. మహిళా అభ్యర్థులకోసం,పురుష అభ్యర్థులకోసం వేరు,వేరుగా మొబైల్, బయో టాయిలెట్స్‌ను పరీక్ష కేంద్రాల్లో



ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సి.సి.కెమెరాలు పరీక్షించాలని, సెల్‌ఫోన్, చేతి గడియారాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతిలేదని, ప్రతి క్లాస్ రూమ్‌లో గోడ గడియారంలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఈ. వెంకటాచారి, డి.సి.పి.ఎస్. భాస్కర్, ఏ.సి.పి. ఆశోక్‌కుమార్, ఏ.సి.పి. ఎస్. భాస్కర్, సిహెచ్. ఆశోక్‌కుమార్, భాస్కర్, ఆర్డీవోలు మహిపాల్‌రెడ్డి,దశరథ్‌సింగ్, చీఫ్ సూపరింటెండెంట్లు,ఫ్లయింగ్ స్క్వాడ్స్,డిపార్టుమెంట్ ఐడెంటిఫికేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ తూర్పు కాలనీల సమస్యలను పరిష్కరించండి

## పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్యకు పరిష్కారం చూపండి : ఎమ్మెల్యే దేవిరెడ్డికి కాలనీల వాసుల వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తూర్పు కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా వివిధ కారణాల మూలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ ట్రంక్ లైన సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కాలనీల వాసులు ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి విన్నవించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో శివారు కాలనీల వాసులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలలో భూగర్బ డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడం వలన తలెత్తుతున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో రెండు విడతలుగా నిధులు మంజూరు చేయించి దాదాపుగా 3.5 కోట్లతో రెండు వరసల పైపులు వేయించడం జరిగందని, మధ్యలో వ్యవసాయ భూములు ఉండడం వలన ముందుకు సాగలేదని, వారిని సాధ్యమైనంతవరకు త్వరలో పిలిచి మాట్లాడి ట్రంక్ లైన్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలలో ఇదివరకే5 కోట్ల నిధులతో భూగర్బ డ్రైనేజీ కొరకు శంకుస్థాపనలు చేశామని, ఔట్ లెట్ కలిసిన చోట ఇప్పటికే పనులు పూర్తి చేశామని మిగతా కాలనీలలో కూడా డ్రైనేజీ ట్రంక్ లైన్ పూర్తి చేసి భూగర్బ డ్రైనేజీ పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్‌గౌడ్, యూత్ నాయకులు మునగాల రాఘవేందర్‌రావు, కాలనీల అధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, కృష్ణ, శ్రీ శైలం, రమేష్, రాజుగౌడ్, నర్సిరెడ్డి, లక్ష్మీపతి, యాదిరెడ్డి, రాంబాబు నాయక్, సూర్యనాయక్, శశి కాంత్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు శుక్రవారం కార్యాలయంలో శంభీపూర్ క్రిష్ణ వారిని మర్యాదపూర్వకంగా కలిసారు. తమ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం కిష్టాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ యూత్ నాయకులు గణేష్ పుట్టిన రోజు సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అభ్యుదయ గ్రామీణ రాష్ట్ర కమిటీ జింఖానా మైదానంలో ఎగ్జిబిషన్‌ను ప్రారంభం - అధ్యక్షురాలు కోట దేవికా దేవి





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరోబీ హస్తకళావృత్తుల వారికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వారి ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించేందుకు పలు చోట్ల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు దేవి దేవకీ తెలిపారు. సికింద్రాబాద్ జింఖానా మైదానంలో నూతనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి అందులో హస్తకళలను భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన హస్తకళ కళాకారులను, వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం హస్తకెళలే కాకుండా వినోదపరితమైన కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేసి చిన్న పెద్ద తేడా లేకుండా వినోదాన్ని అందించే వివిధ క్రీడలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 171 ప్రాంతాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రదర్శనలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా డ్వాక్రా మెక్మా సంఘాలకు ప్రదర్శన మూలంగా ప్రోత్సాహం లభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కోటా దేవికా దేవి, నిర్వాహకులు మహేశ్వరరావు, అడ్వైజర్ సాయి చౌదరి, రబ్బాన్ ఆజాద్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గార్డియన్ సర్టిఫికేట్ కావల్సినవారు నేషనల్ ట్రస్ట్ ఆక్ట్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లాలో నివసిస్తూ గార్డియన్ సర్టిఫికేట్ కావల్సినవారు నేషనల్ ట్రస్ట్ ఆక్ట్ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే వారి పూర్తి వివరాలు పరిశీలించి,లీగల్ గార్డియ్ సర్టిఫికేట్‌ను జారీ చేయబడుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నేషనల్ ట్రస్ట్ ఆక్ంట-1999 ప్రకారం నియమించబడిన లోకల్ లెవెల్ కమిటీ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ ట్రస్ట్ ఆక్ట్ చట్ట ప్రకారం మానసిక,వైకల్యంగల నాలుగు రకాల వ్యక్తులకు లీగల్ గార్డియన్ సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మానసిక వైకల్యంగల వ్యక్తుల పోషణ,నిర్వహణ అనేది వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు చూసుకోవాలని,తల్లిదండ్రుల తదానంతరం వీరి బాగోగులు చూడడం కష్టతరమవుతుందని,ఈ చట్టం ప్రకారం ఆ పిల్లల బాగోగులు చూడడానికి జిల్లా కలెక్టర్‌గారి అధ్యక్షతన ఒక కమిటీ ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో 2020నుంచి 2024వరకు 35 సర్టిఫికేట్లు జారీ చేయడం జరిగిందని, మూడు నెలలకు ఒకసారి లోకల్ లెవల్ కమిటీ జిల్లా కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్,కమిటీ సభ్యులు మంజుల కళ్యాణ్,నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సూర్య



# సూర్య కథనానికి స్పందన

## - బర్త్ డే దావత్...ఫుల్ జోష్‌లో ఉపాధి హామి సిబ్బంది.. కథనం పై స్పందించిన జిల్లా అధికారులు




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది ముక్కుమ్మడిగా విధులకు డుమ్మా కొట్టి కార్యాలయంలో లేకపోవడం పట్ల పలు విమర్శలు దారి తీసిన ఘటన గత సెప్టెంబర్ నెల 26న వెలుగులోకి వచ్చింది. ఇట్టి విషయంపై ఆరా తీయగా అందులో ఒక ఏపిఓ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని ఒక ప్రముఖ అమ్మవారి ఆలయానికి తీసుకెళ్ళి దావత్ ఇచ్చిన విశ్వసనీయ సమాచారం పై సూర్య దినపత్రిక ప్రత్యేక కథ నాన్ని ప్రచురించింది. దీనిపై జిల్లా డిఆర్‌డిఏ అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకొని డిప్యూటేషన్ పై మునుగోడు ఉపాధి హామీ ఏపీఓను తిరుమలగిరి సాగర్ మండలానికి బదిలి చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు చేశారు. నూతన ఏపిఓగా మండలంలోని సింగారం గ్రామానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ ఇండ్ల నాగరాజుకు బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు. విధులకు సిబ్బంది అందరితో డుమ్మా కొట్టించి దావత్ ఇచ్చిన ఏపీఓ డిప్యూటేషన్ పై బదిలీ కావడంతో మండల వ్యాప్తంగా సూర్య దినపత్రికకు, ప్రతినిధికి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యం

## బిజెపి సీనియర్ నాయకులు కంభంపాటి నరసింహ



మునుగోడు, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యం అని బిజెపి సీనియర్ నాయకులు కంభంపాటి నరసింహ అన్నారు. శుక్రవారం మండలంలోని సానబండ గ్రామంలో బూత్ అధ్యక్షుడు చిలుముల ఆంజనేయులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఆన్‌లైన్‌లో నూతన సభ్యులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ సోషల్ మీడియా కన్వీనర్ సుమన్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని కొట్టాల గ్రామపంచాయితీకి చెందిన మేతరి నిర్మల భర్త లింగయ్య 36000, కల్లేట్ల వెంకటేశం తండ్రి అంజయ్య అనారోగ్యతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందారు. గతంలో వీరు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో లబ్దిదారులకు నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితా నగేశ్ అందచేశారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ మండల నాయకులూ లపంగి బిక్సమ్, చేపూరి సైదులు, నీలకంఠ, శివ, ఊరిపక్క నర్సింహా, ఏరుకొండ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ షర్మిలను కలిసిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు



మునగాల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను శుక్రవారం బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్‌లు విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ పదవులలో బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని మీరు కూడా అదే విధానాన్ని కొనసాగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

## డివిజన్ జట్టుకు ఎంపికైన

# పిట్టలగూడెం మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు




గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : ఎస్‌జీఎఫ్ దేవరకొండ డివిజన్ వాలీబాల్ జట్టుకు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనారిటీ గురుకుల కళాశాల విద్యా ర్థులు ఎంపికయ్యారు. శుక్రవారం దేవరకొండలో జరిగిన ఎంపికల్లో కళాశాలకు చెందిన మనోహర్, శివ అనే విద్యార్థులు అండర్ 17 విభాగంలో మండలం నుండి డివిజన్ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 19న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్, డిప్యూటీ వార్డెన్ సయ్యద్ మియా, పిఈటీ శ్రీనులు అభినందించారు.

## అంబుజా సిమెంట్ కంపెనికి అనుమతులు ఇవ్వొద్దు అంటు అఖిలపక్ష నాయకులు

# జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేటలో ఆధాని గ్రూప్ ఏర్పాటు చెయ్యబోయే అంబుజా సిమెంట్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ, జిల్లా జాయింట్ కలెక్టర్ బెన్ షాలోమ్ అఖిలపక్షం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మాల్లారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బోడ్డపల్లి వేంకటేశం, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, అఖిలపక్షం నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహన్, ఎండి జమీర్ధోన్, నాగటి ఉపేందర్, రామిని రమేష్, నల్ల వెంకట్ రెడ్డి, మాడూరి ప్రభాకర్, బెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

# కేసుల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై ఏది

## బుల్డోజర్ ప్రభుత్వం పై త్వరలో ప్రజలు తిరుగుబాటు

## డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



రాజాపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ రైతులను మోసం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. రాజపేటలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్ కూతురి నిశ్చితార్థ వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలపై రైతులపై మహిళలపై కపట ప్రేమలు చూపుతూ ఎన్నికల హామీలు నెరవేర్చకుండా పది నెలలపాటు సమయాన్ని వృధా చేశాడని రేవంత్ రెడ్డిని విమర్శించారు. హైడ్రా పేరుతో అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల పంపిణీ, ఆడపడుచు వివాహానికి తులం బంగారం, పెన్షన్ పెంపు,రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ, రైతుబంధు లాంటి పథకాలు ఏవి అమలు కావడం లేవని కేవలం మాటలకే పరిమితమైనాయని అన్నారు. మరో 22 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను నిండా ముంచాడని సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు. ప్రజల పాలన కాదని ప్రజా వంచన పాలనని మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయిందని అందుకు రేవంత్ రెడ్డి విధానాలే కారణమన్నారు. తన గురువు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ అమరావతికి రియల్ ఎస్టేట్ వ్యాపారం తరలిపోయే విధంగా రేవంత్ రెడ్డి విధానాలు ఉన్నాయన్నారు. పది నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసడించుకుంటున్నారని ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ ప్రభుత్వంపై కూడా ప్రజల నుండి వ్యతిరేకత రాలేదని గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలను వంచన చేస్తున్న రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సంధిలా భాస్కర్ గౌడ్, బెడిదే వీరేశం, బొంగోని ఉప్పలయ్య, గుంటి కృష్ణ, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు కొనసాగుతున్న గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు మూడవరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఇంజనీర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శుక్రవారం ఎలక్ట్రికల్స్, సింగిల్ ఫేస్, త్రి ఫేస్, మోటార్ల రిపేర్లు, ప్యానెల్ బోర్డు గురించి శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏఈఈ అనంతరెడ్డి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనక శ్రీనివాస్ కొండం నరసింహులు సున్నాయిల సత్తయ్య చిలుక అంజయ్య మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

